కవర్ స్టోరీ

# ధిక్కార శతఘ్ని

# దాశరథి



*అది 1944వ సంవత్సరం.*
*ఓరుగల్లు కోటలో ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రథమ వార్షికోత్సవాలు జరుగుతున్నాయి.*
*సాహిత్య గిరిశిఖరం సురవరం ప్రతాపరెడ్డి గారు అధ్యక్షుడు.*
*చక్కని పందిళ్లు వేశారు, ఎందరెందరో సాహితీవేత్తలు తరలివచ్చారు.*
*ఆ సభలపై నిజాం సర్కారు కన్నెర్ర చేసింది. కత్తులూ కటార్లు కాదు, కలాలను ధరించిన కవులను*
*చూసి గడగడ వణికిపోయింది. ఉక్రోషంతో చెలరేగిన రజాకార్లు పందిళ్లను తగులబెట్టారు.*
*కవి సమ్మేళనం ప్రారంభిద్దామనే సరికి అగ్నిజ్వాలలు, భస్మరాశులు.*
*ఏమైనా సరే కవి సమ్మేళనం జరిపి తీరవలసిందే అని నిశ్చయించుకున్నారు సురవరం ప్రతాపరెడ్డి.*
*పొట్టివాడైనా గట్టివాడిగా కనిపిస్తున్న ఒక యువకవి*
*'లడేంగే ఔర్ మరేంగే' అని ముందుకు ఉరికాడు.*
*జ్వాలల్లో ఆహుతి అయిపోతాం గాని, కవి సమ్మేళనం జరిపితీరుతాం.*
*ఇక శాంతించేది లేదు అన్నాడు.*



... దేశపతి శ్రీనివాస్